# నెల్లూరు ముచ్చట్లు

## ఎసి కూరగాయల మార్కెట్‌పై కలెక్టర్ దృష్టి

రౌడీయిజం, అక్రమాలకు వేదికైన నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్దనున్న కూరగాయల మార్కెట్‌పై కలెక్టర్ రవిచంద్ర దృష్టిసారించారు. ఇక్కడి వ్యాపారులు దుకాణాలకు అద్దె చెల్లించకుండా ఒక రాజకీయ శక్తి, మరో రౌడీ శక్తి అండతో రెచ్చిపోతున్న వైనాన్ని తెలుసుకొన్న ఆయన మార్కెట్ లావాదేవీల జాబితాను మార్కెటింగ్ శాఖాధికారులను అడిగినట్లు తెలిసింది. కలెక్టర్ గారు ఆకస్మికంగా మార్కెట్ తనిఖీ చేస్తే ఇక్కడ జరిగే అవినీతి, అక్రమాలు బయట పడతాయి. తూకంలో మోసాలు చక్కదిద్దితే కలెక్టర్‌ను ప్రజలు పదికాలాలు గుర్తు పెట్టుకొంటారు.

## సిఎం పర్యటనలో తుపాకి పోయింది

25తేది ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా కాన్వాయ్‌లో పరుగెడుతుండిన ఒక పోలీస్ అధికారి తన తుపాకిని పోగొట్టుకొన్నాడు. వుద్యోగం పోతుందని బిక్కమొఖం వేశాడు. అదృష్టవశాత్తూ ఈ తుపాకీ సిఎం సెక్యూరిటీ సిబ్బందికి దొరకడంతో జాగ్రత్తగా వుండమని మందలించి ఇచ్చేయడంతో ఊపిరి పీల్చుకున్నాడా అధికారి.

## నగరంలో ఈవ్‌టీజింగ్

నెల్లూరు నగరంలో ఈ మధ్య ఈవ్ టీజింగ్ ఎక్కువయ్యింది. కాలేజీలు, బస్టాపులు, టీ అంగళ్లు, కూల్‌డ్రింక్ షాపుల వద్ద తిష్టవేస్తున్న అల్లరిమూకలు దారిన వెళ్లే విద్యార్థినులు, మహిళలను రాచిరంపాన పెడుతున్నారు. 28తేది వేదాయపాళెం బస్టాపులో నిల్చొని వున్న విద్యార్థినిని ప్రేమించమంటూ ఒక ఆకతాయి వేధించనారంభించాడు. దీన్ని భరించలేని విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకోవడంతో స్థానికులు గమనించి రోమియోకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈవ్‌టీజర్లను అదుపు చేయను నగర పోలీసులు కాస్త శ్రద్ధ చూపాల్సి వుంది.

## విశాఖకు వెళ్లిన నెల్లూరు కార్పొరేటర్లు

'కార్పొ'పాలనపై అవగాహన తెచ్చుకోను నెల్లూరు మేయర్, మరో 38 మంది కార్పొరేటర్లు 1తేది విశాఖపట్నం బయలుదేరి వెళ్లారు. కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన విశాఖపట్నంలో మూడు రోజుల పాటు పర్యటించి అన్ని విషయాలు తెలుసుకొని రావడం ఈ యాత్ర లక్ష్యం. నెల్లూరును అభివృద్ధి చేస్తామంటే ఎవరు కాదంటారు?

## ప్రతిభా అవార్డులన్నీ రత్నం విద్యార్థుల స్వంతం

ఇంటర్మీడియట్ బోర్డు గత ఏడాది ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులకు ప్రతిభా అవార్డులు ప్రకటించింది. బైపిసి విభాగంలో తొమ్మిది మందికి ఈ అవార్డులు ప్రకటించగా వీరంతా రత్నం విద్యా సంస్థల్లో ఇంటర్ చదివిన వారే కావడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. జిఎస్ కుముద 978, సాయికృష్ణ 974, ప్రదీప్‌కుమార్‌రెడ్డి 971, విశ్వశాంతి 971, శృతి 970, వై.అపర్ణ 969, ధీరజ్ కుమార్ 963, అచ్యుతరాణి 963, అఫీఫా మొగల్ 960 మార్కులు సాధించి ఈ అవార్డులు స్వంతం చేసుకొన్నారు. ఎమ్పీసి విభాగంలో సి.వెంకటభారతి 976, శివస్వరూప్ 971, కీర్తి 963 మార్కులు సాధించి ఈ అవార్డులు పొందారు. అవార్డు గ్రహీతలను రత్నం విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ అభినందించారు.

## మధురై నేత్రాలయ

కంటి వైద్యంలో విశేష అనుభవమున్న డాక్టర్లు ఎ.వేణుగోపాలరెడ్డి, కుంతలశ్రీ నెల్లూరు అర్బన్ బ్యాంక్ ఎదురుగా మధురై నేత్రాలయను పెట్టారు. 2తేది దీన్ని కోయంబత్తూరు అరవింద్ నేత్రాలయం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.నరేంద్రన్ ప్రారంభించగా, ఆపరేషన్ థియేటర్‌కు డాక్టర్ పి.సత్యన్ రిబ్బన్ కత్తిరించారు. హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎ.వేణుగోపాలరెడ్డికి కోయంబత్తూరు అరవింద్ హాస్పిటల్‌లో ఐదేళ్ల పని చేసిన అనుభవముంటే, డాక్టర్ కుంతలశ్రీ ఎంబిబిఎస్‌లో గోల్డ్‌మెడలిస్ట్; చేయి తిరిగిన ఫ్యాకో సర్జన్. వీరి ఆస్పత్రి జనాభిమానం పొందాలని ఆకాంక్షిస్తున్నాం.

## సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28తేది నగరంలోని ప్రముఖ హైస్కూళ్లలో ఘనంగా జరిపారు. గోమతి స్కూల్‌లో ఈ కార్యక్రమానికి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల శాస్త్రవేత్త డాక్టర్ జగదీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సైన్స్ కేవలం ప్రయోగశాలకు, క్లాస్ రూమ్‌కు పరిమితం కాదని దైనందిన జీవితంలో నిత్యం ఎన్నో రూపాలలో మనం సైన్స్‌ను గమనించవచ్చన్నారు. సర్ సివి రామన్ ఫిజిక్స్‌లో రామన్ ఎఫెక్ట్ కనుగొనటానికి మూడు వందల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ సైన్స్ టీచర్లుగా ఎంపిక చేసిన విజయలక్ష్మి, పద్మప్రియ, ఉమాలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోమతి స్కూల్ డైరెక్టర్ అరుణ కూడా పాల్గొన్నారు.

***

నెల్లూరు నారాయణ కాన్సెప్ట్ స్కూల్‌లో సైన్స్ సమ్మిట్‌ను జిల్లా కలెక్టర్ రవిచంద్ర ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయి వరకు విద్యా అవగాహన కూడిందిగా వుండాలి గాని, కంఠస్థ పద్ధతులకు కట్టుబడి వుండకూడదన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులను పలు రకాలుగా ప్రశ్నించి సమాధానాలు రాబట్టి ఉత్సాహ పరిచారు. విద్యా సంస్థల జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వేణు, అకడమిక్ ఇన్‌ఛార్జి జెవి నారాయణమూర్తి, విజయశేఖర్‌రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

***

నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వేదవ్యాస ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు పలు రకాల 'వర్కింగ్ మోడల్స్' ప్రదర్శించారు. చక్కని మోడల్స్ ప్రదర్శించిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ ఎపి బాలాజీ బహుమతులు పంచారు.

## లెండి కాలేజి వార్షికోత్సవం

నెల్లూరులో లెండి కాలేజి ఏడవ వార్షికోత్సవం పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా నగర మేయర్ పులిమి శైలజ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. సిండికేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జె.అరుణాచలం, కాలేజి కరస్పాండెంట్ శశికాంత్‌రెడ్డి, కాలేజి ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.

## మహాభారత ఉపన్యాసాలు

నెల్లూరు సాహిత్య సదస్సు నేతృత్వంలో మహాభారతంలోని విరాటపర్వంపై టౌన్‌హాల్‌లో 6, 7, 8 తేదీల్లో ఉపన్యాసాలు ఏర్పాటవుతున్నాయి. జిల్లెళ్లమూడి మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల లెక్చరర్ మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి 6తేది విరాట నగర ప్రవేశం, 7తేది కీచకవధ, 8తేది ఉత్తర గోగ్రహణం గూర్చి మాట్లాడుతారు. వక్తను కాళంగి శేషగిరి రావు సన్మానిస్తారు. సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయమంటున్నారు సదస్సు గౌరవాధ్యక్షుడు గోసుకొండ వేంకటసుబ్బయ్య.

## శాస్త్రీయ సంగీత విభావరి

నెల్లూరు త్యాగరాజ సాంస్కృతిక సభ నేతృత్వంలో సరస్వతినగర్‌లోని మోడరన్ స్కూల్‌లో 5తేది శాస్త్రీయ సంగీత విభావరి ఏర్పాటయ్యింది. దీనిలో సీనియర్ గాయనీమణులు దుర్గా రాజ్యలక్ష్మి, జె.బాలార్కలతో వర్ధమాన గాయకులు ఎ.రమాదేవి, టి.నాగలక్ష్మిలత, సాయిరాం కుమారి, సాయి సౌమ్య, సాయి మౌనిక, ఇ.లోకేశ్వర్, కార్తికేష్, కిరణ్మయి, అనూష, అనూష ప్రియ పాల్గొంటారు. వీరికి పుదుకోట్టై ఆర్.రామనాథన్, ఎమ్వీ రమేష్ వయోలిన్, మృదంగంపై సహకారమందిస్తారు. మోడరన్ స్కూల్ అధినేత వాకాటి విజయకుమార్‌రెడ్డి తన తల్లితండ్రులు వాకాటి పెంచలమ్మరెడ్డి, రాధమ్మల స్మృత్యర్థంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు.

## వీఆర్ చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థి ప్రతిభ

జనవరి నెల చివరి వారంలో నేషనల్ మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ సెర్చ్ సంస్థ నిర్వహించిన పరీక్షలో నెల్లూరు వీఆర్ చిల్డ్రన్స్ అకాడమీలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.దినేష్ రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించాడు. దినేష్‌ను అకాడమీ కరస్పాండెంట్ ఆనం వివేకానందరెడ్డి, డైరెక్టరు శ్రీమతి పద్మజా రెడ్డి, మాజీ హెడ్మాస్టర్ నరసింహారెడ్డి ఈ సందర్భంగా అభినందించారు.

## పోలీసు స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జనవరి నెల చివరి వారంలో జరిగిన నేషనల్ టాలెంట్ టెస్ట్ హిందీ విభాగంలో నెల్లూరు కెవిఎస్ వ్యాస్ పోలీసు సంక్షేమ పాఠశాల ఎమ్డీ గయాజుద్దీన్ ప్రతిభ కనపర్చి మూడవ స్థానంలో నిలిచాడు. జిల్లా స్థాయిలో జి.మమత ద్వితీయ స్థాయిలో నిలిచింది. ఈ బాలిక స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతుంది. ప్రతిభ కనపర్చి, స్కూల్ ప్రతిష్ట పెంచిన విద్యార్థులు గయాజుద్దీన్, మమతలను ఎస్పీ, ఎఎస్పీ, ఆర్‌ఐలు అభినందించారు.

## ఇషారా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

నెల్లూరు రంగనాయకుల పేటలోని రైలు వీధిలో గల ఇస్లామియా, అరేబియా మహిళా కళాశాల ఆవరణలో ఇషారా స్వచ్ఛంద సంస్థ 26తేది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. శిబిరాన్ని ఇస్లామియా కళాశాల నిర్వాహకులు షేక్.ముఫ్తీ ఇలియాజ్ ప్రారంభించారు. ఇషారా సంస్థ అధ్యక్షుడు హబీబ్బులా మాట్లాడుతూ తమ సంస్థ కుల, మతాలకు అతీతంగా పేదలకు వైద్య సదుపాయాలు అందించను 24 గంటలు సిద్ధంగా వుందన్నారు. శిబిరంలో 500 మందికి డాక్టర్లు బిజా, సత్యప్రియ, శ్రీనివాస్, జలీల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

## బుష్ రాక నిరసిస్తూ కలెక్టర్‌కు వినతి పత్రం

అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ భారతదేశ పర్యటనను నిరసిస్తూ జమాతే ఇస్లామీ హింద్ నెల్లూరు నగర శాఖ 1తేది జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. బుష్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యుద్ధోన్మాదిగా మారాడు. ప్రపంచ రౌడీ పాత్రను పోషిస్తూ ఐక్య రాజ్యసమితి, ప్రపంచ బ్యాంకును తన జేబు సంస్థలను చేసుకొని బీద దేశాల రక్తం త్రాగుతున్నాడని, పథకం ప్రకారం ముస్లింలను అంతమొందిస్తున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో షహబుద్దీన్, వసీం అహ్మద్, ఎం.ఏ.ఖాదర్, ఫయాజ్, అబ్మతుల్లా, అబ్దుల్ సమి, రాషిద్, ఆతిఫ్ ఇస్మాయిల్ తదితరులున్నారు.


**కావలెను**

పొగతోటలోని వెంకటరమణ హోటల్‌కి దగ్గర్లో కారు పార్కింగ్‌కు అనువైన స్థలం లేదా షెడ్డు బాడుగకు కావలెను.

**సెల్ : 98489 66167**


## శ్రద్ధాంజలి



జననం 12.06.1949 — మరణం 18.02.2006

ఉన్నతమైన వ్యక్తిత్వం, సమున్నత నిరాడంబరత్వం మూర్తీభవించి,
మానవత్వం పరిమళించిన ప్రేమామృత మూర్తిత్వం నిండిన
నా స్నేహితుడు **శ్రీ గిల్లి సుబ్బారావు గారు**
తేది 18-2-06 శనివారం నాడు స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు చిరశాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

బాధాతప్త హృదయంతో...
**చిల్లకూరు రమణారెడ్డి**
ఆర్.ఆర్.ప్యాలెస్ లాడ్జి, అత్తితోట అగ్రహారం, నెల్లూరు. ఫోన్: 2330972

## ఉచిత విద్యుత్

మొదటి పేజీ తరువాయి

హెచ్చరిక కూడా చేశారు. మన రాష్ట్రాన్ని ఎట్లా అదుపు చేయాలి అనే అంశంపై చర్చించడానికి కేంద్ర గ్రిడ్ సంస్థ బెంగుళూరులో ఒక సమావేశం ఏర్పాటు చేసింది. తాత్కాలికంగా పరిస్థితిని అదుపులోకి తెచ్చుకోవడానికి పొరుగు రాష్ట్రాల నుంచి కరెంట్ కొనుగోలు ప్రారంభించింది ప్రభుత్వం. రోజుకు నాలుగు నుంచి ఆరు కోట్ల వరకు ఇందుకోసం వెచ్చిస్తున్నారు. అయితే ఈ కొనుగోలు ఎంతోకాలం జరగదు. కరెంట్ మీద అంత పెట్టుబడి పెట్టే పరిస్థితిలో ఖజానా లేదు. జల విద్యుత్ ఉత్పత్తిని అధికం చేయడం కోసం శ్రీశైలం నుంచి రోజుకు 24 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇది కూడా ఆత్మహత్యా సాదృశ్య నిర్ణయమే. శ్రీశైలం రిజర్వాయర్‌ను మార్చి నెలలోనే ఖాళీ చేస్తే, ఏప్రిల్, మే నెలలలో వ్యవసాయం, కరెంటు ఉత్పత్తి కూడా దెబ్బ తింటాయి. గత సంవత్సరం వలె జూన్ నెలలో వానలు కురిస్తే ఫర్వాలేదు. అందులో ఏ మాత్రం ఆలస్యం అయినా కోలుకోలేని నష్టం కల్గుతుంది. మంచినీళ్లకు కూడా కటకట లాడవలసిన దుస్థితి ఏర్పడుతుంది.

ఈ కరెంట్ అనర్థాలన్నిటికీ ఉచిత విద్యుత్ పథకమే కారణమని అధికారులు చాటుమాటుగా మథన పడుతున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకం అమలు ప్రారంభించినప్పుడు అప్పటి అధికారులు ఆయన్ను తప్పుతోవ పట్టించే లెక్కలు ఇచ్చారని ఒక వాదన విన్పిస్తున్నది. రాష్ట్రంలో వ్యవసాయ మోటార్ల సంఖ్య 20 లేదా 21లక్షల వరకు మాత్రమే వున్నదని నివేదిక ఇచ్చారట ముఖ్యమంత్రికి. కానీ అప్పట్లో కరవు పరిస్థితి వల్ల బావులు ఎండిపోయి, దాదాపు మూడు లక్షల మోటార్లను రైతులు తీసి ప్రక్కన పెట్టి వుండినారు. నీళ్లు లేకుండా కరెంట్ బిల్లులు కట్టడం దేనికని రైతులు పడిన జాగ్రత్త అది. ఉచిత విద్యుత్ పథకం లెక్కలలో వీటిని పరిగణనకు తీసుకోలేదు. ఈ ఏడాది నీటి వసతి బాగా పెరగడంతో అవన్నీ మళ్లీ రంగంలోకి వచ్చాయి. మరొక ప్రక్కలోతు బావుల నుంచి నీరు తోడుకునే రైతులు తమ మోటార్ల సామర్థ్యాన్ని బాగా పెంచారు. ఐదు హార్స్ పవర్ బదలుగా 10 హార్స్ పవర్ మోటార్లు బిగించుకున్నారు. డిస్‌కనెక్ట్ అయిన మోటార్లు మళ్లీ వాడకంలోకి రావడం; హార్స్ పవర్ పెరగడంతో కరెంట్ వాడకం అదుపుతప్పి పోవడమే కాక; ట్రాన్స్‌ఫార్మర్ల మీద ఒత్తిడి అధికమైంది. దాన్ని తట్టుకోవడం విద్యుత్ సంస్థకు అలివి కావడం లేదు.

ఉచిత విద్యుత్ ఎంత ప్రమాదకరమైన పథకమో ఇప్పుడిప్పుడే అర్థమౌతున్నది ప్రభుత్వానికి. కానీ చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని ప్రయోజనం లేదు కదా? కరెంట్ సరఫరా విషయంలోనే కాదు, ఖర్చు విషయంలో కూడా ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం సరైన అవగాహనకు రాలేక పోతున్నదని పిస్తున్నది. ఈ ఏడాది బడ్జెట్లో విద్యుత్ సంస్థకు ఇచ్చే సబ్సిడీని 1600 నుంచి 1400 కోట్లకు తగ్గించారు. విద్యుత్ ఉచితంగా ఇస్తూ, సబ్సిడీని తగ్గించడం ఏమిటి అన్నది ప్రశ్న. దీనివల్ల సంస్థపై మోయలేని భారం పడుతున్నది. విద్యుత్ సంస్కరణల తర్వాత ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల ఆర్థిక అవసరాలపై ప్రభుత్వం తన దృష్టం వర్గ

జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ బిల్డింగ్స్,
బాగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354

నట్లు ఆటలాడే అవకాశం లేదు. అది చట్ట విరుద్ధమైన చర్య అవుతుంది. అధికారులు ఆ విషయాన్ని ముఖ్యమంత్రికి స్పష్టంగా చెప్పారు కూడా. కానీ ఆయన చేతిలో ఏమీ లేని పరిస్థితి. కరెంట్ ఇబ్బందులు ఇదే మోస్తరు కొనసాగితే, రేపు మండలాల ఎన్నికల తర్వాత ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించడం అనుమానమే అని భావిస్తున్నారు పరిశీలకులు.

## రెవెన్యూ కిలాడీలు

5వ పేజీ తరువాయి

అవకాశం వుంది. పలువురు ప్రభుత్వ వుద్యోగులు సైతం భార్యల పేరిట తెల్ల రేషన్ కార్డులు పొందారంటే ఇక్కడి కార్యక్రమం ఎంత సవ్యంగా జరిగిందీ అర్థం చేసుకోవచ్చు. ఉన్నతాధికారులు రాపూరు రెవెన్యూ వుద్యోగుల పనితీరుపై విచారణ చేయిస్తే విషయాలన్నీ బయట పడతాయి.

## అంగట్లో అంగన్‌వాడీ పోస్టులు

ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కొత్తగా మంజూరైన అంగన్‌వాడీ పోస్టులు అంగట్లో సరకుగా మారిపోయాయి. ఇటీవల 59 మంది కార్య కర్తలు, మరో 59మంది ఆయా పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా 400మంది దరఖాస్తు చేసుకొన్నారు. అయితే కొంతమంది చోటా నాయకులు అంగన్ వాడీ కార్యకర్త పోస్టు ఇప్పిస్తామని 15వేల నుంచి 30వేల రూపాయల వరకు వసూలు చేసుకొంటున్నారు. ఆయా పోస్టు కు ఐదు వేల నుంచి 15వేల రూపాయలకు బేరం పెడుతున్నారు. వీరంతా తాము ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి ద్వారా పోస్టు లిప్పిస్తామంటుండడం విశేషం. మరికొందరు దళారులు తాము సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి పోస్టులు ఓకే చేయి స్తామంటూ వసూళ్లలో నిమగ్నమై వున్నారు. మొత్తం మీద ఉదయగిరి మండలంలో అంగన్‌వాడీ పోస్టులు అర్హతలేని వ్యక్తులకు దొరికేట్లున్నాయి.



నెల్లూరులోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్‌లో సైన్స్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రవిచంద్ర ప్రక్కన విద్యా సంస్థల జిఎం విజయభాస్కర్‌రెడ్డి

## బార్లకు డోర్లు

5వ పేజీ తరువాయి

రావడం లేదు. గ్రామంలోని మెయిన్ బస్టాండ్‌కు వచ్చి తిరిగి వెళ్లి పోతున్నాయి. దీని మూలంగా ఆర్టీసి బస్టాండ్‌లో బస్సులు వస్తాయని ఎదురు చూసిన జనానికి నిరాశ మిగులుతుంది. ఆర్టీసి బస్టాండ్‌కు బస్సు వచ్చేలా చేయడంలో డిపో మేనేజర్ విఫలమయ్యారనవచ్చు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ బస్టాండ్‌కు ఆర్టీసి బస్సులు వచ్చేలా చేయాల్సి వుంది.


# మాతృదేవోభవః



నిర్యాణం : 1995 మార్చి 1తేది

## స్వర్గీయ శ్రీమతి రుక్మిణమ్మ

(స్వర్గీయ తిక్కవరపు బాబురెడ్డి గారి ధర్మపత్ని)

### మా మాతృమూర్తి 11వ వర్ధంతి

సందర్భంగా

ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... ఆమె ఆత్మీయులైన వారందరికీ

ఆ మాతృదేవత ఆశీస్సులు కోరుకుంటూ...

మరియు
కుటుంబ సభ్యులు

... డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి,
కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి

## జవహర్‌భారతి

మొదటి పేజీ తరువాయి

వినడానికే అసహ్యంగా, సిగ్గుపడే విధంగా జరిగిన ఈ ఘోరంపై మొదట కాలేజి యాజమాన్యం అసలు స్పందనే చూపలేదు. ఇది బయటపడితే కాలేజి పరువు పోతుందని సందేహించినట్లున్నారు. అయితే కొంత ఆలస్యంగా పోలీసుకు సమాచారం అందడంతో, వారు రంగంలోకి దిగి, ఆటవికంగా ప్రవర్తించిన విద్యార్థులు 11 మందిని అరెస్ట్ చేశారు. యాజమాన్యం నిస్సహాయతను గమనించి, దీన్నొక వీరోచిత కార్యంగా భావించి, ఆ దుర్ఘటన తర్వాత కూడా నిర్భయంగా కాలర్లు ఎగరేసుకుంటూ కాలేజీలో తిరిగిన కీచక విద్యార్థులు, పోలీసు రంగంలోకి వచ్చిందని తెలియగానే, ఊరు వదలి పారిపోయారు. వారి కోసం నెల్లూరు, ప్ర.. శం జిల్లాలలో వెతుకుతున్నది పోలీస.. కొత్త ఎస్పీ సూర్యనారాయణ గారు దీన్ని తీవ్రంగా పరిగణించి, ప్రత్యేక బృందాలను నియమించి మరీ, నిందితుల కోసం వేట మొదలు పెట్టించారు.

దొంగలు పడిన ఆరు నెలలకు నిద్ర లేచినట్లు, పోలీసు వచ్చిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు ప్రిన్సిపాల్ గారు. వార్షికోత్సవం తర్వాత అమ్మాయిలకు తోడుగా పోలీసు రక్షక్ వాహనాన్ని పంపామని చెప్పారాయన. అయితే పోలీసు అధికారులు దీన్ని ఖండించారు. సిఎం పర్యటన బందోబస్తులో నిమగ్నమై వున్న తాము అల్లరి జరుగుతున్నదన్న సమాచారం అందడంతో ఇద్దరు హోంగార్డులను మాత్రమే పంపామని; వారు కాసేపు వుండి వచ్చేశారని, ఆ తర్వాత జరగవలసిన దారుణాలు జరిగిపోయాయని చెప్పారు వారు.

కావలిలోని ప్రజా సంఘాలు దీన్ని తీవ్రంగా పరిగణించి, వుద్యమం మొదలు పెట్టాయి. 21 ప్రజా సంఘాలు కలిసి, ఒక సమాఖ్యగా ఏర్పడి, ఎస్పీకి వినతి పత్రం ఇచ్చాయి. జాయింట్ కలెక్టర్ దృష్టికి కూడా ఈ విషయం తీసుక వెళ్లారు. అయితే కేసు ఎవరి మీద పెట్టాలో, ఏమని పెట్టాలో అర్థం కాక తలలు పట్టుకున్నారు పోలీసులు. విద్యార్థినులపై అత్యాచారం అని కేసు పెడితే, అనవసరంగా ఆ విద్యార్థినుల బ్రతుకు బజారుకెక్కుతుంది. అట్లని వదిలి వేస్తే, ఈ అల్లరిమూక మరింత బరితెగించి పోతుంది.

విద్యార్థులు ఇంత ఆటవికంగా, అనాగరికంగా ప్రవర్తించడం ఇది ప్రథమమేమీ కాదని చెప్తున్నారు స్థానికులు. హాస్టల్‌లో కానీ, కాలేజీలో కానీ వీరి ఆగడాలు శృతిమించి పోయివున్నాయట. హాస్టల్‌లోనే మందు సేవించడం, ఒళ్లు మరిచి పోయి నగ్న నృత్యాలు చేయడం వీరికి రివాజుగా మారిందట. ఇటీవల ఒక రోజు ఒక పందిని పట్టుకుని వచ్చి, దాన్ని హాస్టల్ ముందే చంపి, హాస్టల్‌కు సంబంధించిన కుర్చీలు, ఇతర ఫర్నిచర్ విరగగొట్టి మంట వేసి, అందులో ఆ పందిని కాల్చుకుని తిన్నారట. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ హాస్టల్ ఎంత అరాచకమయంగా తయారై వుండేది. ఇటువంటి వాటి వల్ల కాలేజి ప్రతిష్ఠ మంటకలిసి పోతుంది. ఇంత ఘోరం జరిగిన తర్వాత అయినా కాలేజి యాజమాన్యం పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని, కఠినమైన క్రమశిక్షణ చర్యలకు పూనుకుంటే తప్ప ప్రయోజనం వుండదు. అందుకు సాహసిస్తారా అన్నదే ప్రశ్న.

అమ్మాయిల మీద అత్యాచారానికి కారకులైన వారందరినీ కాలేజి నుంచి బహిష్కరించాలని; వారికి మరే కాలేజీలో సీటు దొరకకుండా టిసిలలోనే వారి దుష్కృత్యాల గురించి వ్రాసి పంపాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

SONY Xplod MP3 with 2 YEARS WARRANTY
CAR ZONE
EXTRA FITTING SHOW ROOM
Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.
Ph: 5529991, 2309790, Cell: 94406 91303

శుభ ప్రారంభం
Dia'aid
Dr. Madhav's
DIABETES CARE CENTRE
డా॥ మాధవ్స్ డయాబిటిస్ కేర్ సెంటర్
16-2-377, సాయిబాబా మందిరం ప్రక్కన,
గాంధీనగర్, నెల్లూరు - 1. ఫోన్: 2316090
5-3-2006తేది ఆదివారం ఉ॥ 8.30 గం.లకు
ప్రారంభకులు : పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు గారు
డయాబిటిక్ ఫుట్ క్లినిక్ ప్రారంభకులు :
ప్రొఫెసర్ డా॥ పి.వి.రావు, M.D., P.hd
Prof. & Head
Dept. of Endocrinology & Metabolism,
NIMS, Hyd.

డా॥ మాధవ్ పావులూరి
M.B.B.S. Dip Diab (NIMS)


దక్షిణ భారతదేశంలో అతి తక్కువ
బంగారం ధర, తరుగు, & మజూరీ
ఇచ్చే ఒకే ఒక్క షోరూం
బ్యాంగిల్స్ మేళా
డైమండ్ జ్యూయలరీ,
ఏంటిక్ జ్యూయలరీ
'సరికొత్త శ్రేణిలో
100% 91.6 బంగారు నగలు
రాళ్ళ నగలపై రాళ్ళ తూకం మినహాయింపు
గోల్డ్ ప్యూరిటీ చెక్ మిషన్
గోల్డ్ గ్యారంటీ కార్డ్
CHANDANA BROS
CMR
EXCLUSIVE
Silks & Jewels
AMPLE PARKING
చందన బ్రదర్స్ ప్రక్కన
G.T. రోడ్, నెల్లూరు


స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు
నిర్యాణం: 06-03-2001

# పంచమ వర్ధంతి



పూజ్యులు
స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు

స్వర్గస్థులై 06.03.2006 నాటికి
ఐదు సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా
వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: వేమిరెడ్డి శ్యామలమ్మ
కుమారుడు: వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
కాంట్రాక్టర్
రామ్మూర్తినగర్, నెల్లూరు